# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 24 ఆగస్టు, 2025 | పేజీలు : 08




## ఇటుకల పహాడ్‌లో ట్రైనీ బీట్ ఆఫీసర్ల పర్యటన

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** తెలంగాణ ఫారెస్ట్ అకాడమి 37వ బ్యాచ్ ట్రైనీ బీట్ ఆఫీసర్లు క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం సిర్పూర్ (టి) రేంజ్ పరిధిలోని ఇటుకల పహాడ్ ప్రాంతాన్ని సందర్శించారు. ప్లాంటేషన్ విజయవంతం కావడానికి తీసుకున్న చర్యలు, టైగర్ ట్రాకింగ్ విధానాలపై ఇన్‌ఛార్జ్ ఎఫ్ఆర్ఓ ప్రవీణ్‌కుమార్ వారికి వివరించారు. అనంతరం ప్లాంటేషన్‌లో ఏర్పాటు చేసిన నీటి కుంటలు, చెక్‌డ్యామ్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ గంగి రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు, బీట్ ఆఫీసర్ నరేష్, వాచర్లు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల

# ఎంపిక వేగవంతం : కలెక్టర్

**ప్రజాపక్షం/కరీంనగర్:** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, ఆ దిశగా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ పథకం అమలుపై కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హౌజింగ్, ఆర్అండ్‌బి అధికారులతో సమీక్షించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నూరు శాతం పూర్తి చేయాలని, గృహప్రవేశాలకు సిద్ధం చేసేలా చూడాలని సూచించారు. జిల్లాలో 3499 ఇండ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని, తుది దశకు చేరేలా లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలన్నారు. మార్కౌట్ పూర్తయిన ఇల్లు ప్రారంభించేలా చూడాలన్నారు. పద్మనగర్, హుజురాబాద్, జమ్మికుంటలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాన్ని సమీక్షించారు. ఇక్కడ మౌలిక వసతులు త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్, ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఇళ్ల స్థలం లేకుండా ఇందిరమ్మ ఇల్లు కోసం ధరఖాస్తు చేసుకున్న వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపు కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, హౌజింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేశ్వర్, ఆర్అండ్‌బి ఈఈ నరసింహచారి, డిఈ శ్రీకాంత్, ఏఈ రాజశేఖర్‌లు పాల్గొన్నారు.



### రోబోట్స్ ఎడ్యుకేషన్ సద్వినియోగం చేసుకోవాలి

సోహం అకాడమీ ఆద్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న రోబోట్స్ ఎడ్యుకేషన్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సప్తగిరి కాలనీ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులు ప్రదర్శించిన రోబోటిక్స్ ప్రయోగాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. జిల్లాలోని 15 ప్రభుత్వ పాఠశాలల్లో సోహం అకాడమీ రోబోటిక్స్ ఎడ్యుకేషన్‌ను ఉచితంగా అందిస్తోంది. థియరీతో పాటు ప్రయోగాత్మకంగా నిజజీవితంలో రోబోట్స్‌ను తయారు చేయడం, వినియోగించడంపై పాఠాలు నేర్పుతున్నారు. నేర్చుకున్న అంశాల ద్వారా విద్యార్థులు సొంతంగా ప్రయోగాలు చేసేలా శిక్షణ ఇస్తున్నారు. శనివారం ఈ శిక్షణ తరగతికి హాజరైన కలెక్టర్ రోబోట్స్ విద్య నేర్చుకుంపన్న బాలికలతో మాట్లాడారు. వారు తయారు చేసి పరికరం ఏ సమయంలో ఏ అవసరానికి ఉపయోగపడుతుందో అడిగి తెలుసుకున్నారు. రోబోట్స్ ఎడ్యుకేషన్‌ను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా సైన్స్ మ్యూజియంలోనూ ఒక గదిని కేటాయించి రోబోట్స్ ఏర్పాటు చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సోహం అకాడమీ ఫౌండర్ సహదేవ్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్‌రెడ్డి తదితరులున్నారు.

## ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్న వరద కాలువతో బెంబేలు



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం కొండన్నపల్లి, న్యాలకొండపల్లి వద్ద వరద కాలువలో నీటి ప్రవాహం ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గత 15 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి కాలువలో వరద ఉధృతి పెరిగి మోటార్లు, స్టార్టర్లు వరదలో కొట్టుకుపోయాయని రైతులు మొరపెట్టుకుంటున్నారు. స్థానిక రైతుల కథనం ప్రకారం కాలువలో అకస్మాత్తుగా నీటి ప్రవాహం అధికమై వరద కాలువ అంచున అమర్చిన మోటార్లు, స్టార్టర్లు వరద ముంచేసింది. కష్టపడి కొన్న మోటార్లు, స్టార్టర్లు ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. కనీ సం అధికారులు ముందే హెచ్చరికలు జారీ చేసి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమనుపట్టించుకునేవారు ఎవరూ లేరని ఆరోపిస్తున్నారు. అధికారులు ముందస్తు చర్యలు తీసుకుకోకపోవడం,వరద ప్రమాదాన్ని అంచనా వేయకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు మండిపడుతున్నారు. ప్రస్తుతం వరద ముప్పుతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పంటలకు నీరు రావడమే కాక, సాగు సదుపాయాలు కోల్పోవడం వల్ల భవిష్యత్తు పంటలపై సైతం ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం అందించాలని, ఇలాం టి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాని ప్రజలు, రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ ఏఈని వివరణ కోరగా వరద కాలువలో కెపాసిటీకి తగ్గట్టుగానే నీటిని విడుదల చేశామని, కెపాసిటీకి మించి నీటిని విడుదల చేయలేదని తెలిపారు.

## వడ్డీ వ్యాపారులపై పోలీసుల దాడులు

**ప్రజాపక్షం /ఆర్మూర్ :** నియోజకవర్గంలోని ఆర్మూర్ మునిసిపల్ పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని సుర్బిర్యాల గ్రామంలో ఆర్మూర్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం నుంచి ఆర్మూర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారులపై ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ శనివారం ఉదయం పోలీసు సిబ్బందితో కలిసి మెరుపు దాడులు నిర్వహించారు. అక్రమ వడ్డీ వ్యాపారుల ఇండ్లలో వారి ఆఫీసుల్లో సోదాలు నిర్వహిస్తు ఆర్మూర్ పోలీసులు అక్రమమైన కీలక దస్తావేజులను స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ వడ్డీ వ్యాపారుల ఇళ్లల్లో శనివారం సాయంత్రం వరకు సోదాలు ఆర్మూర్ మునిసిపల్ పట్టణ కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా కొనసాగిస్తామని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ గౌడ్ వివరించారు. ఆర్మూర్ పోలీసులు వడ్డీ వ్యాపారులపై ఆకస్మికంగా దాడులు నిర్వహించడంతో ఆర్మూర్ ప్రాంతంలోని అక్రమ వడ్డీ వ్యాపారులు



తీవ్ర కళకళం చెలరేగింది. ఎప్పుడు ఏ సమయాన ఏ అక్రమ వడ్డీ వ్యాపారి ఇండ్లల్లో ఆఫీసుల్లో సోదాలు జరుగుతాయో నన్న భయం వడ్డీ వ్యాపారుల్లో నెలకొంది. ఆ వడ్డీ వ్యాపారులు మమ్మల్ని ఈ పోలీసుల దాడినుంచి తప్పించు భగవంతుడా అంటు వారి ఇష్టదైవాలను వేడుకోవడంతోపాటు, పోలీసు బృందాలు రైడ్ చేస్తే ఏవిధంగా తప్పించుకోవాలని విశ్వప్రయత్నాలను వడ్డీ వ్యాపారులు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం.

## లక్ష్మీ నరసింహ ఆలయంలో భక్తుల సందడి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** శనివారం అమావాస్య సందర్భంగా ఎడపల్లి మండలం జాన్కంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద గల పవిత్ర అష్టముఖి కొనేరులో స్నానాలు ఆచరించడానికి భక్తులు పోటెత్తారు. ఉదయం 4గంటల నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పుష్కరిణిలో స్నానాలు ఆచరించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టముఖి కొనేరు వద్ద భక్తుల సౌకర్యార్థం భద్రతా ఏర్పాట్లను ఆలయ సిబ్బంది, పోలీసులు, గ్రామస్తులు పర్యవేక్షించారు. శనివారం అమావాస్య అరుదుగా వచ్చే సందర్భంగా అష్టముఖి కోనేరులో స్నా నాలు ఆచరిస్తే సర్వపాపాలు తొలగుతాయని, శని దోషాలు హరింపబడతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. దీంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భక్తులు పుష్కరిణిలో స్నానం ఆచరించేందుకు విచ్చేశారు. ఈఓ వేణు, మాజీ ధర్మకర్త మండలి సభ్యులు, గ్రామ యువకులు పర్యవేక్షించారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు 11 కెవి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఆదివారం చెట్ల కొమ్మలు తొలగించనున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు నిలిపివేయనున్నట్లు ఏ డీ ఈ మహేందర్ పత్రిక ప్రకటనలో తెలిపారు.దీని వల్ల తాటిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో తాటిపల్లి,లంబాడి పల్లి వ్యవసాయబావులకు, గృహ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందనీ ఏ డీ ఈ వివరించారు. ఈ అంత రాయనికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## మల్యాల ఎస్ఐకి ప్రశంసపత్రం అందజేత




**ప్రజా పక్షం/మల్యాల :** నెల వారి నేర సమీక్ష సమావేశం లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జగిత్యాల జిల్లా మల్యాల ఎస్సై నరేష్ కుమార్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రసంశ పత్రాన్ని అందజేసి అభినందించారు.శనివారం జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయం లో నేర సమీక్ష సమావేశంలో జిల్లాలోనీ పోలీస్ అధికా రులందరితోని ఎస్పీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మల్యాల పోలీస్‌స్టేషన్ యస్.ఐ నరేష్‌కుమార్‌ను జిల్లా ఎస్పీ అభి నందించి ప్రశంశ పత్రం అందజేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## ఆవులేగను ఎత్తుకెళ్లిన దొంగలు

**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో ఆవు లేగను ఎత్తుకెళ్లిన సంఘటన వెలుగుచూసింది. శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన చిలువేరు మధునయ్య అనే రైతు వ్యవసాయ పొలం వద్ద పశువుల పాక వేసి ఆవు లేగను సాదుతున్నాడు. శనివారం తెల్లవారుజామున ఆవుపాలు పిండేందుకు వెళ్లిన మధునయ్యకు ఆవు లేగ కనిపించకపోవడంతో కేశవపట్నం పోలీసులను సంప్రదించారు. వెంటనే కేశవపట్నం పోలీసులు ఆముదాలపల్లి పెట్రోల్ పంపు వద్ద సిసి ఫుటేజీలను పరిశీలించగా రాత్రి సమయంలో ట్రాలీ ఆటోలో మధునయ్యకు చెందిన ఆవులేగ తరలిస్తున్న దృశ్యాలు రికార్డు అయ్యాయి. సిసి ఫుటేజీలను స్వాధీనం చేసుకున్న పోలీసులు బాధితులతో కలిసి పశువుల సంత జరిగే ప్రాంతాలకు తరలివెళ్లారు. కాగా ఇటీవల మండలంలోని మొలంగూర్‌లో ఆవును చోరీ చేసిన సంఘటనలున్నాయి.

## సీజనల్ వ్యాధులపై సర్వే

**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం తాడికల్‌లో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై ఇంటింటా సర్వే నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఆకస్మిక జ్వరాలు అనారోగ్య సమస్యలు కనిపిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ప్రభాకర్, డాక్టర్ శ్రావణి, సిహెచ్‌వో భాస్కర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలో విద్యారంగం కుదేలైంది..



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కాంగ్రెస్ పాలనలో విద్యారంగ కుదేలైందని ఈ రాష్ట్రంలో లిక్కర్‌కు మంత్రి ఉండొచ్చు గానీ సమాజాన్ని మార్చే విద్యార్థులను భావిభారత పౌరులుగా మార్చే విద్యావ్యవస్థకు మాత్రం మంత్రి లేకపోవటం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం స్థానిక ధర్నాచౌక్ వద్ద ఈ జిల్లాకు సంబంధించిన గత మూడు సంవత్సరాలుగా బకాయి పడ్డ ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు దీక్షకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షతగా వ్యవహరించగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, నాగేశ్వర్, సుజాత ప్రారంభించి సంఘీభావం తెలిపారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లను విడుదల కకాపోవటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని వారికి ఆత్మహత్యలు శరణ్యమా అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజుకుమార్, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఆజాద్, చక్రి, నవీపేట్ మండల కార్యదర్శి గోవింద్, నాయకులు గణేష్, సతీష్ నాయకులు పాల్గొన్నారు.

## మంటపాల అనుమతుల పేరిట ఆంక్షలు తగవు

**ప్రజాపక్షం/చొప్పదండి:** రాష్ట్ర ప్రభుత్వం వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారిపై అనుమతులు తీసుకోవాలంటూ విధిస్తున్నా ఆంక్షలు సిగ్గుచేటని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ప్రభుత్వాలు హిందువుల ఐకమత్యంను దెబ్బతీయాలనే కుట్రతో పోలీస్‌స్టేషన్‌లో గణేష్ మండప నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలని, వారి ఖర్చుతోనే ప్రభుత్వ నిబంధనలకు సంబంధించిన ఫ్లెక్సీలు ప్రదర్శించుకోవాలని, విద్యుత్ అధికారులకు, డిజెలకు అనుమతులు తీసుకోవాలని ఇబ్బందులకు గురిచేస్తూ క్రమంగా హిందువులు వారి ఉత్సవాలు జరుపుకోకుండా దూరం చేసే విధంగా చేయడాన్ని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఏ ఇతర వర్గాలకు వారి పండగలకు లేని ఆంక్షలు కేవలం హిందువులకే ఎందుకని ప్రశ్నించారు. హిందువుల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం హిందువులు ఐకమత్యంగా జరుపుకునే ఉత్సవాలను వారికి దూరం చేసే ప్రయత్నంలో బాగమే ఈ ఆంక్షలని పేర్కొన్నారు. రాబోయే బిజెపి ప్రభుత్వంలో అన్ని జివోలను రద్దు చేసి స్వేచ్ఛగా హిందువులు పండుగలు జరుపుకునే రోజు దగ్గరలోనే ఉందని తెలిపారు. అందరికీ సహకరిస్తామని తెలిపారు.

## కళాకారుల అవగాహన



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో పారిశుద్ధ్య నిర్వహణ,మత్తు పదార్థాల ( డ్రగ్స్ ) వలన కలిగే గురించి కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశానుసారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్, భీమ్ రాజు పల్లి ,రంగధాములపల్లి గ్రామాల్లోని ప్రజలకు తెలంగాణ సాంస్కృతిక సారథి జగిత్యాల కళాబృందం చే అవగాహన కల్పించారు .ప్రజలందరూ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియ చెప్పారు .ఈగలు దోమలు లేకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని మలేరియా ,డెంగ్యూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడాలని కళాకారులు మాట పాటల ద్వారా అవగాహన కల్పించారు.గ్రామాల్లో యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసై తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ,యువత మత్తు బానిస కాకుండా సమాజంలో గౌరవంగా బతకాలని నలుగురికి ఆదర్శంగా కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ,తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు,నాయకులు,ఆశ కార్యకర్తలు ,అంగన్వాడి టీచర్లు ,ఐకెపి వివో ఏలు ,మహిళలు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో వెల్లివిరిసిన భక్త పారవశ్యం



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని ఝాన్సీ రోడ్ గల గణేశ్ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయంలో శ్రావణమాసంలో చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి 108 నైవేద్యాలతో అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గణేష్ నవదుర్గా త్రి శక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్డకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ చివరి శ్రావణ శుక్రవారం మహిళలకు పవిత్రమైన రోజుల మహిళలు 108 నైవేద్యాలతో అమ్మవారికి సమర్పించి వారి కోరికలను తీర్చమని వేడుకున్నారు. ప్రతి శ్రావణమాసంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నోములను నోచుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంట్ విజయ్, ముల్క గంగాధర్, కార్తీక్ అర్చకులు శివ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రత తప్పనిసరి

**ప్రజాపక్షం/కోరుట్ల:** మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సందీప్‌కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థుల భాగస్వామ్యంతో శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ వి.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు

## జనహిత పాదయాత్ర సక్సెస్ చేయాలి

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించనున్న జనహిత ప్రజాయాత్రను సక్సెస్ చేయాలని చొప్పదండి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకోవడానికి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, టిపిసిసి తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథులుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఆదివారం జరగనున్న జనహిత పాదయాత్రకు చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు విశేషంగా తరలిరావాలని కోరారు. గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల నుంచి మధురానగర్ చౌరస్తా వరకు జరగనున్న జనహిత పాదయాత్రలో ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, వివేక్ వెంకటస్వామి, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు పాల్గొంటారని తెలిపారు.

## చిన్నారులకు ఆటల పోటీలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** జాతీయ క్రీడా దినోత్సవ వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, అంగన్‌వాడీ చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. అంగన్‌వాడీ చిన్నారులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల రన్నింగ్ పోటీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించారు. రన్నింగ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మెడల్స్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, సిడిపిఓ సబిత, జిల్లా సైన్స్ అధికారి జయపాల్‌రెడ్డి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి తదితరులున్నారు.



## గిఫ్ట్ ఆర్టికల్స్,జనరల్ స్టోర్స్‌లపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండలంలోని గిఫ్ట్ ఆర్టికల్స్, జనరల్ స్టోర్స్‌లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల ఫోటో ,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ బాధ్యులు శనివారం మండల ఎస్సై నరేష్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బొడిగె అజయ్ కుమార్ మాట్లాడుతూ ఫోటో ఫ్రేమ్స్ కష్టమర్స్‌కు తగిన రేట్లు నిర్ణయించుకుని ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ వినియోగదారులకు అందజేస్తున్నామని తెలిపారు. కాగా గిఫ్ట్ ఆర్టికల్స్,జనరల్ స్టోర్స్ వారు ఇచ్చే ఫ్రేమ్స్ అతి తక్కువ ధరలకు ఇస్తుండడంతో తమ జీవనోపాధి కోల్పోతుండగా వినియోగదారులకు తమపై ఉన్న నమ్మకాన్ని కోల్పోతున్నామని వాపోయారు. తాము ఇచ్చే ఫ్రేమ్‌కు, జనరల్ స్టోర్స్ ఇచ్చే ఫ్రేమ్‌కు చాలా వ్యత్యాసం ఉంటుందని, ఇది వినియోగదారులు గమనించడం లేదన్నారు. కేవలం ఫోటోగ్రఫీ రంగంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న తమపై గిఫ్ట్ ఆర్టికల్స్, జనరల్ స్టోర్స్ వారు తక్కువ ధరల్లో ఇవ్వడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వారు ఎలాంటి ఫోటో ఫ్రేమ్స్ అమ్మకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ నరేష్‌రెడ్డి ని కోరారు.

# యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం.. బలవంతపు అరెస్టులు తగవు



ప్రజాపక్షం/చిగురుమామిడి: ఎరువుల కొరతను నిరసిస్తూ బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో చిగురుమామిడి బస్టాండ్ ఆవరణలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ట్రాఫిక్ స్తంభించడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో పోలీసులు చేరుకుని ఆందోళన చేస్తున్న బిఆ రఎస్ నాయకులను బలవంతంగా లాక్కెళ్లే ప్రయత్నం చేయ డంతో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. బొమ్మనపల్లి మాజీ ఎంపిటిసి కత్తుల రమేష్ పోలీసు వాహనం ఎదుట పడుకుని నిరసన వ్యక్తం చేయగా కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఎస్సై సాయి కృష్ణ తన సిబ్బందితో బలవంతంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసు వాహనంలో స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు లను మోసం చేయటంలో నాటకీయంగా వ్యవహరిస్తోంద న్నారు. వీరికి తోడు కేంద్ర ప్రభుత్వం అదే విధంగా వ్యవహ రిస్తోందని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు లకు సకాలంలో ఎరువులు అందించడంలో పూర్తిగా విఫలం చెందాయన్నారు. సకాలంలో యూరియా పంట లకు వేయకుండా దిగుబడి రాక అప్పులపాలయ్యే పరిస్థి తులు ఏర్పడతాయన్నారు.రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పెసరి రాజేశం, ఆర్గ నైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, మైనార్టీ సెల్ అధ్య క్షుడు ఎండి సర్వర్ పాషా, నాయకులు బెజ్జంకి రాంబాబు, తాటికొండ సందీప్‌రెడ్డి, ఒంటెల కిషన్‌రెడ్డి, కృష్ణమాచారి, బెజ్జంకి లక్ష్మణ్, సన్నీల వెంకటేషం, మిట్టపల్లి మల్లేశం, కరివేద మహేందర్ రెడ్డి, శ్యాం, కూరసంపత్ రెడ్డి, గిట్ల తిరుపతిరెడ్డి, పిల్లి వేణు, తోడేటి శ్రీనివాస్, బుర్ర తిరుపతి, నారాయణ, కొమ్మెర భూపతిరెడ్డి, శరవంద రెడ్డి, మహం కాళి కొమురయ్య, దుస్సా గౌరీ శంకర్, మహేందర్‌రెడ్డి, సారంగపాణి, సదానందం, సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అక్షరాస్యులుగా మార్చాలి

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా పల్లి మండలంలోని ఉపాధ్యాయులకు ,విలేజ్ ఆర్గనై జేషన్ అసిస్టెంట్ (వి వో ఏ )సభ్యులకు నవభా రత్ సాక్షరత కార్యక్రమము (ఉల్లాస్ )పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం మండల విద్యాధికారి రాజన్న ఆధ్వర్యంలో శనివారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ఆర్ పి లు రత్నాకర్ ,స్వర్ణలత పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలని ,గ్రామంలోని ఉపా ధ్యాయులు ,వివో ఏ లు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు .ఉల్లాస్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని ఎంపిక చేసిన కార్యకర్తల ద్వారా వయోజనులకు చదవటం ,రాయటం ,అంకెలు గుర్తించడం వంటి సామర్థ్యాలు నేర్పించాలని సూచించారు.మండల విద్యాధికారి రాజన్న మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా అక్షరా స్యులు అయినా వయోజనులను దూర విద్య విధానం ద్వారా పదవ తరగతి పరీక్షలు రాయించి వారిని పై చదువులకు వెళ్లేలా చూడా లని తెలిపారు .గ్రామంలోని ఉపాధ్యాయులు ,వివో ఏలు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చెరుకు రాజన్న,ఆర్ పి లు రత్నాకర్ ,స్వర్ణలత ,సి ఆర్ పి లు రాజేందర్ ,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పట్టవా?

ప్రజాపక్షం/గొల్లపల్లి : గ్రామపంచాయతీ కార్మి కుల వేతనాలు వెంటనే చెల్లించాలని వారి సమ స్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కో కన్వీనర్ కోమటి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో సిఐటియు మండల అధ్యక్షులు జంగిలి ఎల్లయ్య అధ్యక్షతన గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్‌వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల మహాసభ జరిగింది. జీ.పీ.యూనియన్ సిఐ టీయూ జిల్లా కోకన్వీనర్ కోమటి చంద్రశేఖర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని,స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి కావున ఈ ఎన్నికలలో కీలక పాత్ర పోషించేది గ్రామ పంచాయతీలో పని చేసే ఈ పేద దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారు. ప్రభుత్వం గుర్తించి 51 జీవోకు ముందున్న వారియొక్క పేర్లు ఆన్ లైన్ లో నమోదు చేయుటకు క్రింది స్థాయి అధికారు లకు ఆదేశాలు జారీ చేస్తాం అని హామీ ఇచ్చా రు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్ను కోవడం జరిగింది, తెలంగాణ గ్రామ పంచా యతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)మండల గౌరవ అధ్యక్షులుగా కలు వాల లత, మండల అధ్యక్షులు గా జంగిలి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి గా మాలోతు రాజు నాయక్, కోశాధికారిగా జెరిపోతుల అంజయ్య, తదితరులను ఎన్నుకున్నారు.

## యువ వికాస్, కొత్త ఆసరా పెన్షన్ల కోసం ధర్నా



ప్రజాపక్షం/కొత్తపల్లి: ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్, కొత్త ఆసరా పెన్షన్‌లను వెంటనే అమలు చేయా లని డిమాండ్ చేస్తూ కొత్తపల్లి, రూరల్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ఎన్నికల్లో చేసిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు కుంట తిరుపతి మాట్లాడుతూ మోసపూరిత హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం ఇచ్చిన హామీ లను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు, ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమించడానికి బిజెపి సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ వేముల అనిల్ కుమార్, మాజీ మండల అధ్య క్షుడు కడార్ల రతన్ కుమార్, జవ్వాజి రమేష్, సోమినేని కర్ణాకర్, బోనాల నరేష్, కదారి శ్రీనివాస్, పొర్తి అనిల్, కట్ల శ్రీనివాస్ , బైరెడ్డి వంశీ, మెరుగు మల్లేశం, బోయిని మహేందర్, ఉప్పు శ్రీకాంత్, ఆరె నరేష్, చిన్నబోయిన శ్రీనివాస్, సంపత్‌చారి, జిందం సుకుమార్, బోనాల అంజన్న, నార్ల రాములు, కట్ల వెంకటేష్ ఉన్నారు.

## 26న ఉపాధి అవకాశాలపై కలెక్టరేట్‌లో అవగాహన

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ఈ నెల 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని *జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవ ర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా రాష్ట్ర యువ తకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశా లను కల్పించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసర మైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదు పాయాలు అందిస్తోందని తెలిపారు.జపాన్ లో ప్రస్తుతంనర్సింగ్‌కేర్ (14–16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( 32.76– 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్స్ట్రక్షన్ వర్కర్: (19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ – ఫిట్టర్ / ఎల క్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( 6–10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్ – హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషి యన్ / మేసన్ (12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవ కాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహి స్తున్నామని, ఆసక్తి గల హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నం. 231 ఆగస్టు 26 వరకు సంప్రదించాలని పేర్కొన్నారు.

## మల్కపేట రిజర్వాయర్‌ను నీటితో నింపాలి



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మల్కపేట రిజర్వాయర్‌ను నీటితో నింపాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను వేములవా డలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ మిడ్ మానేరు నుండి పదవ ప్యాకేజీకి నీటిని తీసుకెళుతున్నం దున మనం కూడా మల్కపేట రిజార్వాయర్‌ను మూడు టీఎంసీలకు నింపుకుంటే రైతులకు ప్రయోజనం కలుగు తుందని అన్నారు. గతంలో మాదిరిగా మండలంలోని కొన్ని గ్రామాలలో పంట చివరి దశలో నీటి ఎద్దడి కాగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్‌రెడ్డి కల్పించుకొని పంట పొలా లకు నీటిని విడుదల చేయించడం జరిగిందన్నారు. అదే మాదిరిగా రిజర్వాయర్లో నీటిని నింపి ఉంచితే రైతుల అవసరాల దృష్ట్యా నీటిని విడుదల చేసుకుంటే నీటి ఎద్దడి సులభతరం అవుతుందన్నారు. సానుకూలంగా స్పందించిన ఆయన ఇరిగేషన్ శాఖ సీఈ తో మాట్లాడి నీటి విడుదలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింద న్నారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ కు ఎల్లారెడ్డిపేట మండల రైతుల పక్షాన నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, నాయకులు బాపురెడ్డి ధన్య వాదాలు తెలిపారు.

## ఎలుకదాడిలో గాయపడిన కెజిబివి విద్యార్థులు

వైద్యపరీక్షలు చేసిన పిహెచ్‌సి వైద్యులు

**విచారణ చేసిన అధికారులు**



ప్రజాపక్షం/శంకరపట్నం: శంకరపట్నం మండల కేశవపట్నం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం అర్ధరాత్రి విద్యార్థినిలపై ఎలుకలు దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. కేశవపట్నం కెజిబివిలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు రచన, లాస్య, ప్రణవి, సోనీ, లక్ష్మి ప్రియ, వైష్ణవి, శ్రీయామిని, అర్చన, అనసూయలకు ఎలుకలు గాయపరిచాయి. విషయం తెలుసుకున్న ఎంఈవో రాఘవేంద్ర రెడ్డి వైద్యాధికారి శ్రావణ్ కుమార్ కెజిబివిని సందర్శించారు. ఎలుకల దాడిలో గాయపడిన విద్యార్థులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సంఘటనపై అధికారులు వివరాలు సేకరించి జిల్లా ఉన్నతాధి కారులకు నివేదిక సమర్పించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## 29న వైద్యుల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

ప్రజాపక్షం/పెద్దపల్లి : ఈ నెల 29న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజ రుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి లో ఖాళీగా ఉన్న 2 సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (1 గైనకాలజిస్ట్, 1 ఆర్థోపె డిక్స్) మంథని సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 1 గైనకాలజిస్ట్ పోస్టు, సుల్తానాబాద్ లో ఖాళీగా ఉన్న 1 పిడియాట్రిషియన్ పోస్టు లను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఆగస్టు 29న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందని,ఇతర వివరాలకు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మోదీ కానుక.. సైకిళ్ల పంపిణీ

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: కేంద్ర హోంశాఖ సహాయ శాఖ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ప్రారంభించిన మోదీ కానుక సైకిళ్ల పంపిణీ కార్య క్రమం శనివారం నిర్వహించారు.వెంకటాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచం ద్రారెడ్డి ఆధ్వర్యంలో 55 సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి కృష్ణహరి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఈ సైకిళ్లను సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో మంచి మార్కులు సంపాదించి పాఠశాలకు పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, బిజెపి జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరిగణేష్,ఉపాధ్యాయులు బైరగోని బాలగౌడ్ ఉన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్‌కు వినతిపత్రం

**ప్రజా పక్షం/ వేములవాడ:** భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని పలు గ్రామాల్లోని సమస్యల పరిష్కారం కొరకై తాసిల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018లో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మల్లారం అచ్చన్నపేట గ్రామాలను కలుపుతూ మర్రి పెల్లి మీదుగా రోడ్డు పనులు ప్రారంభించి మధ్యలోనే ఆపివేసిన పనులను పూర్తి చేయాలని అక్కడ ఇండ్లు మరియు భూమి కోల్పోతున్న గ్రామస్తులకు తక్షణమే పరిహారం ఇచ్చి రోడ్డు పనులను ప్రారంభించాలని తెలిపారు. అదేవిధంగా చెక్కపల్లి నుండి వట్టెంల వరకు లింకు రోడ్డు పనులను పూర్తి చేయాలని బొల్లారం, హనుమాజీపేట, లింగంపల్లి, మల్లారం, జయవరం గ్రామాలలో నిర్మించిన చెక్ డ్యాం పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల వరదలు వచ్చిన ప్రతిసారి పంట భూమి కొట్టుకపోవడం జరుగుతుందని కావున ఇట్టి చెక్ డ్యాములకు రిటర్నింగ్ వాల్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గారంటీలను పూర్తిస్థాయిలో రూరల్ మండలంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారంకు ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని లేనిచో రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు అల్లాడి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ప్రధాన కార్యదర్శులు తోటా శేఖర్, వనపర్తి పరశురాములు, రూరల్ మండలంలోని గ్రామాల బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నారీ ఆరోగ్యం కోసం కృషి

**ప్రజాపక్షం/జగిత్యాల:** నారీ ఆరోగ్యంకై మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తమవంతు కృషి చేస్తున్నామని జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబా రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావుల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ (సానిటరీ న్యాప్ కిన్) కార్యక్రమం లో భాగంగా శనివారం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మీ ఆధ్వర్యంలో , రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి కాంగ్రెస్ మహిళ నాయకురాల్లతోకలిసి న్యాప్ కిన్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం బాలికల రక్షణ దృష్ట్యా జిల్లా మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచితంగా శానిటరీ న్యాప్‌కిన్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళలు, పిల్లలు సురక్షితంగా ఉండడంతో పాటు క్యాన్సర్, రి ప్రొడిక్టివ్ సమస్యలను నివారించడం, రుతుక్రమ సమయంలో శుభ్రత పాటించడం ఆరోగ్యానికి చాలా ముఖ్యమని , ఇది ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయ పడుతుందని విజయలక్ష్మీ పేర్కోన్నారు. ప్రతి మహిళ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలన్నారు ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు పిప్పిరి అనిత, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అల్లాల సరిత, చిట్ల లత, రేణుక, పద్మ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అలియాగా, కాలేజ్ లెక్చరర్స్ పాల్గొన్నారు

## బాధ్యతను పెంచింది

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల జిల్లా ఫిజియోథెరఫి ఎన్నికల్లో జగిత్యాల పట్టణానికి చెందిన డాక్టర్ ఓల్గాల అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జగిత్యాల కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ ఫిజియోథెరఫి సెంటర్‌లో డాక్టర్ అశోక్‌ను ఘనంగా సన్మానించారు.డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఈ పదవి తానకు తాన వృత్తిలో మరింత బాధ్యతను పెంచిందని, తాన ఎన్నికకు సహకరించిన అసోషియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కళాశ్రీ గుండేజి రాజు, వొళ్లం మల్లేశం, కోరుకంటి రామ్, వొల్లాల గంగాధర్ పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలపై స్పందించొద్దు

**ప్రజా పక్షం/ వేములవాడ రూరల్:** వేములవాడ రూరల్ మండల పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గణేష్ మండప నిర్వాహకుల తో సమావేశం నిర్వహించడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలనే సదుద్దేశంతో సమావేశాన్ని ఏర్పాటు చేశామని వివరించారు.

## రూ.18వేల వేతనం ఎప్పుడిస్తారు?

**ప్రజాపక్షం/జగిత్యాల:** కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల వేతనం ఇవ్వాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్ల, ఆయాల సాంకేతిక స్థానిక సమస్యలతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తు శనివారం తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ , ఏఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రెండు గంటలపాటు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరీ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు న్యాయమైన ఫోన్లు ఇవ్వకపోవడం, అంగన్‌వాడీ లబ్దిదారులకు ఎఫ్‌ఆర్ఎస్‌లో ఫేస్ క్యాప్చర్ కావటం లేదని, తల్లులకు ఫీడింగ్ ఇచ్చిన యాప్‌లో ఆఫ్‌సెంట్ పడుతుందని వాపోయారు. ఎఫ్‌ఆర్ఎస్ అవ్వకపోవడం వలన టార్గెట్ పూర్తి కావడం లేదని అధికారులు తామపై ఒత్తిడి పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలికలను నాలుగవ సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని ఆదేశాలు ఇచ్చినారని అయితే అంగన్‌వాడీ కేంద్రంలో జీరో నుండి మూడు సంవత్సరాల వరకు అంగన్‌వాడీలో నుండి పియస్సార్ 3 నుండి 6 సంవత్సరాల వరకు అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ ఉండాలన్నారు. నాలుగో సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలలో చేర్చితే అంగన్‌వాడీ కేంద్రాల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ఆయాల ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని , రిటైర్మెంట్ బెనిపిట్ బకాయిలు చెల్లించాలని, కేంద్రం అద్దెలు, ఆరోగ్య లక్ష్మి బిల్లులు, అడ్వాన్సులు ఇవ్వాలని, లేదా నెల నెల చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కార్యాలయాలు అర్హులైన అంగన్‌వాడీ టీచర్లతో భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు టేకుమల్ల సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ భాగ్యలక్ష్మి , ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, ఉపాధ్యక్షులు మునుగోరి హనుమంతు, ప్రధాన కార్యదర్శి ఎండీ ముక్రం, కార్యదర్శులు వెన్న మహేష్‌లతో పాటు సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి వెన్న సురేష్ , నేత కిరణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

### సురవరం మృతికి నివాళులు

సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి నల్గొండ మాజీ లోక్‌సభ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కార్మిక వర్గానికి ప్రజలకు చేసిన సేవలు కొనియాడారు. ఆయన మృతి పట్ల కమ్యూనిస్టు పార్టీకి, కార్మిక వర్గానికి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని నాయకులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు

## సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల జిల్లా ధర్మపురి తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

**ప్రజాపక్షం / ధర్మపురి :** సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల జిల్లా ధర్మపురి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం 2014 లో జీవో 28 ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులందరిని సిపిఎస్ విధానంలోకి నెట్టి వేయబడిందని చెప్పారు. సిపిఎస్ విధానం వల్ల పదవీ విరమణ తరువాత ఉద్యోగుల జీవితం స్టాక్ మార్కెట్ లావాదేవిలపై ఆధారపడి ఉంటుందని అన్నారు. 61ఏళ్ల పాటు సేవలందించిన ఉద్యోగులకు జీవిత చరమాంకంలో దుర్భర పరిస్థితిలో గడపడం బాధాకరమన్నారు. ఇట్టి సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్దరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నేతలు ప్రభుత్వానికి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు బండి మహేష్, కాశెట్టి రమేష్, శీలం రాజేష్, బండి ప్రవీణ్, బక్కశెట్టి రవీందర్, మారంపల్లి రాజేష్, కాశెట్టి శ్రీనివాస్, కనపర్తి సంతోష్, బి. శ్రీనివాస్ రావు, కాశెట్టి వెంకట రమణ, గడిపెల్లి కిరణ్, బుగ్గారపు హరీష్, చల్ల కృష్ణ, కన్నం నాయుడు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9న మహా గర్జన

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెవుల మద్ది రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొకెనపల్లి సతీష్ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 9న చలో పెరేడ్ గ్రౌండ్ వృద్ధుల వికలాంగులవ్, బీడీ, నేత, గౌడ,కార్మికుల ఇతరులకు ఆసరా పెన్షన్ పెంపు కొరకై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరుగనున్న మహాగర్జన విజయవంతం చేయలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో ఎంఎస్ పి మండల అధ్యక్షులు ఆరగంటి జాన్, ఉపాధ్యక్షులు రెడ పాక లింగయ్య, సీనియర్ నాయకులు జెరూపోతుల నరేష్,రవి,నర్సయ్య,ధర్మన్న,గంగయ్య,తదితరులు పాల్గొన్నరు.

## నూరు శాతం అక్షరాస్యత కోసం 'ఉల్లాస్'

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో శనివారం ఉల్లాస్ కార్యక్రమంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి పత్తి రవీందర్ మాట్లాడుతూ వయోజన నిరక్షరాస్యులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకాన్ని క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు చేయాలని అధికారులను, మహిళా సంఘ ప్రతినిధులను కోరారు. మండల విద్యాధికారి సీతాలక్ష్మి మాట్లాడుతూ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన, కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం ఉల్లాస్ పథకం లక్ష్యాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, ఐకెపి ఏపిఎం ప్రవీణ్, మెప్మా ఏపిఎం జలంధర్, రిసోర్స్‌పర్సన్ బండారి సంతోష్, కనపర్తి సంతోష్, సిఆర్‌సిలు సత్యనారాయణ, శ్రీనివాస్, రాజ్ కుమార్, ఉపాద్యాయులు, మహిళా సంఘ ప్రతినిధులు మెప్మా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలి

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో రెడ్డి సంగంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి ఆసుపత్రి డాక్టర్ సాయి చరణ్ వైద్య పరీక్షలు చేశారు. సీజనల్ వ్యాధులు, సాదారణ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ లక్ష్మీపూర్ గ్రామస్తులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.ఈ శిబిరంలో రెడ్డి సంగం ప్రెసిడెంట్ రాజిరెడ్డి, ఎం.స్వామిరెడ్డి, ఎస్.జీవన్ రెడ్డి, పి. జీవన్ రెడ్డి, పి.తిరుపతిరెడ్డి,సుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, జి.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటపటిమ చూపిన పోరాట స్ఫూర్తి








## సురవరం సుధాకర్‌రెడ్డికి ఘన నివాళులు

**ప్రజాపక్షం/శంకరపట్నం:** సిపిఐ అగ్రనేత, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి శనివారం శంకరపట్నం మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. పలువురు ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కన్నం సదానందం, షాదుల్లా, రేగుల కుమార్, గ్రామ కార్యదర్శి పొనుగంటి శ్రీనివాస్, శంకరపట్నం ఆఫీస్ కార్యదర్శి గోదారిలక్ష్మ ణ్ తదితరులున్నారు.

**చిగురుమామిడిలో..**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అగ్ర నాయకుడు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో హైదరాబాదులోని ఆయన నివాసానికి వెళ్లిన కరీంనగర్ జిల్లా సిపిఐ చిగురుమామిడి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్‌రెడ్డిలు సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అన్నారు. సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

**రాజన్న సిరిసిల్లలో..**

సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి కార్మిక కర్షక వర్గానికి తీరని లోటని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి పంతం రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు అన్నారు. సిరిసిల్ల సిపిఐ కార్మిక భవనంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. చిన్ననాటి నుండి ఆయన తండ్రి అయిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాట నాయకులు కామ్రేడ్ వెంకట్రామిరెడ్డి అడుగుజాడల్లో నడిచారన్నారు. సుధాకర్ రెడ్డి సిపిఐ పార్టీ ప్రాథమిక దశ అయిన ఏఐ ఎస్ఎఫ్ నుండి పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎదగడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సోమ నాగరాజు, పండుగ పోషమల్లు, ఆకుల ఆంజనేయులు, లాలశీను, పండుగ చంద్రయ్య, దయ్యాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లిలో..**

సురవరం సుధాకర్‌రెడ్డి మరణం దేశంలోని కమ్యూనిస్టు పార్టీలకు తీరనిలోటు అని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్‌లు అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మృతికి సంతాపం తెలియజేసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమాల్లో తనదైన పోరాటపటిమ చూపిన ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తెలంగాణ పోరులో 2009లో మొదలైన మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఆయన మద్దతు పలకడమే కాదు పార్టీని సైతం ఒప్పించారని, పార్టీ శ్రేణులు ఉద్యమంలో మమేకమయ్యేలా ప్రోత్సహించారని, ఎస్సీ వర్గీకరణపై పలుమార్లు పార్లమెంటులో ప్రస్వావించి చట్ట సవరణ డిమాండ్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, సతీష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ అర్బన్‌లో..**

అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలతో ప్రజల పక్షాన జీవితాంతం పనిచేసే అనేకపోరాటాలు నిర్వహించారని, కమ్యూనిస్టుల ఐక్యత కోసం కృషి చేశారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు అన్నారు. శనివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఐ మాజీ అఖిల భారత ప్రదాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి రమేష్‌బాబు పూలమాలలు వేసి నివాళుల అర్పించి అనంతరం మాట్లాడుతూ అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి సాధారణ జీవితాన్ని గడుపుతు అనేకమంది యువ నాయకులకు ఆదర్శంగా నిలిచారని చివరి వరకు కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సుజాత, విఘ్నేష్, నగర నాయకులు కటారి రాములు, రాజు, చక్రి తదితరులు పాల్గొన్నారు.






## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్:** పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన విద్యార్థి కొడప నవదీప్ పాము కాటుతో గురువారం మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం విద్యార్థి తల్లిదండ్రులకు ఎస్ఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రూ.5 వేల నగదు ఆర్థిక సహాయం అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. నిరుపేద కుటుంబానికి ర్థిక సహాయం అందజేయడంతో ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీసులు శ్రీకాంత్, సురేష్, సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటి అండగా నిలుస్తోందని సొసైటి ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత సూచించారు. ప్రతీ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఆపరేషన్లకు ఎంపికైన 13 మందికి బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి క్యాటరాక్ట్ ఆపరేషన్ల నిమిత్తం పంపించామని వారు తెలిపారు. రోగులకు రవాణా, భోజన సదుపాయాలు కల్పించిన అనంతరం డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ వారితో మాట్లాడారు. తొమ్మిదేళ్లుగా తమ సొసైటి ద్వారా వేల మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధిపొందిన వారు మరికొందరిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య శిబిరం ఇంచార్జి గోపి, కీమ్స్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాల్లో శాంతి భద్రతలు కచ్చితంగా పాటించాలి : డిఎస్‌పి

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి):** వినాయక చవితి సందర్భంగా శాంతి భద్రతలు కచ్చితంగా పాటించాలని డిఎస్‌పి రామానుజం సూచించారు. శనివారం సిర్పూర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన శాంతి సమితి (పీస్ మీటింగ్)కు ఆయన అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ వినాయక ఉత్సవాల్లో చట్టాన్ని గౌరవిస్తూ ప్రతీ ఒక్కరూ పోలీసులతో సమన్వయంతో చేసుకోవాలని సూచించారు. విగ్రహాల నిమజ్జనం శాంతియుతంగా జరగాలని, ఎటువంటి సమస్యలు రాకుండా ప్రతీ ఒక్కరు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. అదే విధంగా ఉత్సవాల సమయంలో లక్కీ డ్రాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని అధికారులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ కమలాకర్ సమన్వయం వహించగా వినాయక కమిటి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం త్వరగా చేపట్టండి

**ప్రజాపక్షం/తాండూర్ :** తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శనివారం సంత వద్ద నిర్మించే సులభ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని తాండూర్ మండల బిజెపి అధ్యక్షుడు ధూడ పాక భరత్ ఆద్వర్యంలో బిజెపి నాయకులు ఎంపిడిఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. శనివారం సంత వద్ద సులభ్ కాంప్లెక్స్ లేకపోవడంతో మార్కెట్‌లో కూరగాయలు అమ్మకం జరిపేవారు, ఇతర వ్యాపారస్తులు, మార్కెట్‌కు వచ్చే ప్రజలకు ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రస్తుతం సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికి నిర్మాణ కార్యక్రమాలు చేపట్టడం లేదని తక్షణమే అధికారులు కాంప్లెక్స నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మామిడి విఘ్నేష్, పుట్ట కుమార్, ఉపాధ్యాక్షులు రేవెల్లి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రామగౌని మహిధర్ గౌడ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మందమర్రిలో టిబి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి పట్టణం యుపిహెచ్‌సి పరిధిలోని దీపక్ నగర్ ప్రాంతంలోని పద్మశాలీ భవన్‌లో టిబి ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న రోగులకు ఎక్స్‌రే పరీక్షల కోసం అవసరమైతే మంచిర్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి జిజిహెచ్ లేదా బెల్లంపల్లి ఆసుపత్రికి 102 అంబులెన్స్ సౌకర్యంతో తరలించి, తిరిగి శిబిరం వద్దకు చేర్చే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ యువజన నాయకులు రాయబారపు కిరణ్, జాదవ్ ఖాన్, మహేష్, గణేష్, చింటూలు పాల్గొని యుపిహెచ్‌సి సూపరింటెండెంట్ పిలుపు మేరకు శిబిరానికి హాజరై, అక్కడ డాక్టర్ జాహ్నవి, ఇన్‌చార్జి సురేఖతో పాటు వైద్య సిబ్బందితో మాట్లాడారు. టిబి వ్యాధి లక్షణాలు, చికిత్స, అవగాహనపై ప్రజలకు సమాచారం అందజేస్తూ ఈ శిబిరం ద్వారా ఎక్కువ మంది రోగులు లబ్ధి పొందేలా చేయాలని ప్రజలను కోరారు.

## కన్నాల ఎర్రగుంట చెరువు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ శివారులోని ఎర్రగుంట చెరువుకు గండి కొట్టిన తిరుమల సబ్ కలెక్టర్ మనోజ్‌కు రైతు కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 6 దశాబ్దాలకు పూర్వం నుండి ఈ ఎర్రచెరువు ఉందని, ఈ చెరువు కింద సుమారు 50 నుండి 60 ఎకరాలకు పైగా పొలాలకు సాగు నీరు అందుతుండేదని, అదే విధంగా ఈ ఎర్రచెరువుల్లో మత్స్యకారులు చేపలు పెంచుకొని ఉపాధి పొందేవారిన, మేతకు వెళ్లిన పశువులు, మేకలకు నీరు, పచ్చిక గడ్డి ఉండేదని, అంతేకాకుండా చెరువులు కట్ట వెంట 20,30 సంవత్సరా తాటి చెట్లు ఉండి కల్లు తీసి అమ్ముకునే గీత కార్మికులకు ఉపాధినిచ్చేవని, అలాంటి చెట్లను కూకటి వెళ్లతో తీసివేసి గౌడ్ సోదరులకు ఉపాధిని నాశం చేశారని ఆరోపించారు. కాగా తిరుమల హిల్స్ రియల్ ఎస్టేట్ యాజమాన్యం 2020,2021 కరోనా కాలాన్ని ఆసరా చేసుకుని మత్తడిని జెసిబిలతో కూల్చి గండి కొట్టి చెరువు మత్తడిని పూర్తిగా ధ్వంసం చేసి భూమిని కబ్జా చేశబూరని తెలిపారు. ఈవిషయమై స్థానిక మత్స్యకారులు, గీత కార్మికులు, గ్రామ రైతులు సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు వారు సరిగా స్పందించలేదన్నారు. అతేకాకుండా కనీసం ధ్వంసమైన చెరువును పరిశీలించిన దాఖలాలు లేవని అన్నారు. చెరువు భవిష్యత్తు సర్వే ఇరిగేషన్ అధికారులపై ఆధారపడి ఎర్రగుంట చెరువు భూమి 11 ఎకరాలు సర్వే నెంబర్ 45లోనే చూపించి చెరువులకు నీరు ఇచ్చే కెనాల్ కాలువ మాత్రం వేరే సర్వే నెంబర్ నుండి దాని పరిగణలోకి తీసుకోకుండా పని కానిచ్చేస్తాం అనే విధంగా సర్వే కొనసాగుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మణి రామ్ సింగ్, ఎండి చాంద్ పాషా, గోగర్ల శంకర్, అంబాల మహేందర్, గొడిసెల లక్ష్మి , దుగుట రాజకుమార్, చొప్పదండి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ప్రాంతంలోని హిమ్మత్ నగర్ నివాసి చింతల నర్సంగం (47) శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీరాంపూర్ ఓసిలో జివిఆర్ కంపెనిలో కాంట్రాక్ట్ పద్ధతిలో వోల్వా డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు, గత కొంతకాలంగా ఆర్థిక పరమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాడని, ఆ కారణం చేతనే ఉరివేసుకున్నట్లు తెలిపారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య లత (ఆశా వర్కర్) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకన్నట్లు ఎస్ఐ మేకల సంతోష్ తెలిపారు.

# అది పాదయాత్ర కాదు.. పనికిరాని యాత్ర

ప్రజాపక్షం/గంగాధరః అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్ప డ్డాక హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ దుయ్యబట్టారు. శనివారం గంగాధర మండ లంలోని మధురానగర్‌లో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలు పేరుతో 420 హామీలు ఇచ్చి రైతులను, మహిళలను, యువతను పూర్తిగా విస్మరించిందన్నారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి రైతు లను అప్పుల బారిన పడేసారన్నారు. మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం ఊసే లేదన్నారు. వృద్ధులకు రూ.4000 పెన్షన్, ఆడబిడ్డకు తులం బంగారం, రూ.15 వేల రైతు భరోసా వంటి హామీలను తుంగలో తొక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క గ్రామంలోనూ అభివృద్ధి పనులకు నిధులు కేటా యించలేదన్నారు. అన్ని కేంద్రం విడుదల చేసిన ఉపా ధిహామీ పథకం నిధుల ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గంగాధర మండలంలో చేపడ తున్న పాదయాత్ర పనికిరాని యాత్ర అన్నారు. ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చారో శ్వేతపత్రం విడు దల చేసిన తర్వాతే పాదయాత్ర చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి వైద రామానుజం, మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, మోడీ రవీందర్, గాజుల మల్లేశం, బండ నరసింహారెడ్డి, ఎడెల్లి పరశురాం, చిల్ల శ్రావణ్, మహేష్, కోల అశోక్, ఎడవెల్లి శశిధర్ రెడ్డి, తూం నారాయణ, సదాల భాస్కర్, శ్రీపతి రాజేంద్ర ప్రసాద్, మల్యాల వినయ్‌సాగర్, సుద్దాల రవీందర్ రెడ్డి, పెంచాల రాములు, గాలిపెల్లి శ్రీనివాస్, మోతె నరసింహారెడ్డి, పోచంపల్లి నరేష్, శ్రీకాంత్, రేండ్ల శ్రీని వాస్, వొద్నాల రాజు, బొమ్మకంటి రాజిరెడ్డి, తాళ్ల రాజ శేఖర్, విజయేందర్‌రెడ్డి, దేశెట్టి శ్రీనివాస్, పెరుక శంకర్, అనిల్, వేముల గంగయ్య, నాయకులు, స్థానికులు, తదితరులున్నారు.

## బట్టల వ్యాపారిపై చీటింగ్ కేసు

ప్రజాపక్షం/గంగాధరః గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన మిట్టపెల్లి రాజేశం చీరల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తు న్నాడు. అతని ఇంట్లో అద్దెకు ఉంటూ వ్యాపారం చేసుకుంటున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన వినోత్ రాజ్‌తో పరిచయం ఏర్ప డింది. మొదట్లో రాజేశం, వినోత్‌కు చీరలు ఇచ్చి డబ్బులు తీసుకు నేవాడు. అయితే కొంతకాలానికి వినోత్‌రాజ్ తనపై నమ్మకం పెంచుకుని రాజేశంతో పాటు అదే గ్రామానికి చెందిన ఇతరుల నుంచి మొత్తం రూ.70,27,800 విలువైన టెక్స్‌టైల్ దుస్తులు వ్యాపార నిమిత్తం తీసుకున్నాడు. అయితే బాకీ డబ్బులు చెల్లించ కుండా తప్పించుకుని పారిపోయినట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై వి.వంశీకృష్ణ తెలిపారు.

## ఆల్ఫోర్స్ మహిళా కళాశాలకు రవీంద్రనాథ్‌ఠాగూర్ అవార్డు



ప్రజాపక్షం/కరీంనగర్: ఏక్ ఉపదేశ్ మీడియా వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ అవార్డు 2025 ప్రధానోత్సవం హైదరాబాద్‌లోని నియోకన్వెన్షన్‌లో శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పిజి కళాశాలకు రీజినల్ అకడమిక్ ఎక్సలెన్స్ 2025 జాతీయ అవార్డును కైవసం చేసుకుందని కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు. రెండు నెలల క్రితం అవార్డు కేటగిరీలో నామినేషన్ వేయగా కళాశాల బోధనా పద్ధతులు, బోధనా సిబ్బంది శాతంతో పాటు గత మూడేళ్ల ఉత్తీర్ణత శాతం, ప్లేస్‌మెంట్స్, ప్రయో గశాలలు, లైబ్రరీ తదితర అంశాలలో పరిగణకు తీసుకుని తమ ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాలకు జాతీయ అవార్డు ప్రకటిం చారని తెలిపారు. ఈ మేరకు నియో కన్వెన్షన్, జన్వాడలో ఏక్ ఉప దేశ్ మీడియా ప్రతినిధులు కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రె డ్డికి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో జరి గిన అభినందన కార్యక్రమంలో వి.రవీందర్‌రెడ్డిని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థినులు పాల్గొని ఘనంగా సత్కరించారు.

## 25న చలో హైదరాబాద్

ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః బిసి సంక్షేమ సం ఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపి ఆర్. కృష్ణయ్య ఈనెల 25న ఇందిరాపార్కు వద్ద సత్యా గ్రహ దీక్ష చేపడుతున్నట్లు బిసి సంఘాల నాయ కులు తెలిపారు. కరీంనగర్‌లోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో బిసి సంఘాల నాయకులు సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఈ దీక్షకు మద్దతుగా గ్రామ, మండల, నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున బిసి కుల సంఘాల నాయకులు, బిసి సంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థులు, యువకులు వేలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. 42 శాతం బిసి రిజర్వేషన్ అమ లయ్యే విధంగా ఆర్.కృష్ణయ్య దీక్షకు సంఘీభావం తెలపాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్ని కలు నిర్వహించాలని కోరారు. లేని పక్షంలో ప్రభు త్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేశం పటేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు, చిగుర్ల శ్రీనివాస్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప, కన్వీనర్ రవీంద్ర చారి, నగర అధ్యక్షుడు అనుమాస నితిన్, జిల్లా ప్రధాన కార్య దర్శి పెద్ది శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరతపై ధర్నాకు బిఆర్ఎస్ యత్నం



ప్రజాపక్షం/గంగాధరః గంగాధర మండలం మధు రానగర్ చౌరస్తాలో రైతులు ఎదుర్కొంటున్న ఎరు వుల కొరతపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ శనివారం రైతులతో కలిసి ధర్నా చేపట్టడానికి యత్నించారు. ఈ క్రమంలో పోలీసులు ఆయనను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఏం చేశా రని ఈ పాదయాత్ర చేస్తున్నారంటూ మండిపడ్డారు. రైతులకు సక్రమంగా ఎరువులిచ్చినందుకా? నీళ్లిచ్చినం దుకా? రైతుబంధు ఇచ్చినందుకా? రుణమాఫీ చేసినం దుకా? అంటూ ప్రశ్నించారు. గోబ్యాక్ మీనాక్షి అంటూ నినాదాలు చేశారు. రైతులు ఎరువులు దొరకక ఇబ్బం దులు పడుతుంటే ప్రభుత్వం తమాషా చూస్తుంద న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమూ ఎరువుల కొరత అన్నారు. ఎరువులు కావాలని రైతులు రోడ్లపైకి వస్తే వారిని అవమానిస్తారా? సిగ్గులేని మంత్రులు, ముఖ్యమంత్రులు అంటూ ధ్వజమెత్తారు. రైతుల కోసం రోడ్డెక్కితే అక్రమ అరెస్టులు చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎరువుల కోసం రోడ్లపై లైన్లు కట్టి నిలబడితే బిఆర్ఎస్ నాయకులు చెప్పులు పెట్టించి ఫోటోలు తీస్తున్నారడం సిగ్గుచేటన్నారు. రైతుల బాధలు నాటకాలుగా ఉన్నాయా? రేవంత్‌రెడ్డి అంటూ మండిప డ్డారు. తెలంగాణ ఏర్పడి పదేండ్ల తర్వాత రైతులు మళ్లీ రోడ్లు మీదకు వచ్చి ఆందోళన చెందుతున్నారన్నారు. ఇదేం ప్రజాపాలన అంటూ దుయ్యబట్టారు. భారతదేశ చరిత్రలో ఇలాంటి కాంగ్రెస్ ప్రభుత్వం లేదని, ఇకపై రాదన్నారు. వెయ్యి స్పీడ్‌లో పోతున్న అభివృద్ధిని జీరో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. రైతును రాజు చేసింది కెసిఆర్ ప్రభుత్వం అయితే రైతును రోడ్డె క్కించిన అసమర్థ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి సర్కారుద న్నారు. తెలంగాణ కిందిస్థాయి కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రభుత్వ పాలన నచ్చడం లేదన్నారు. రైతులకు ఎరు వులు అందక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రైతుల సమ స్యను పరిష్కరించాలని కోరారు. ఈ సంఘటనతో మధు రానగర్‌లో కొంతసేపు ఉద్రిక్తత వాతావరణం చోటుచే సుకుంది.

## శాంతియుతంగా పండుగ జరుపుకోవాలి

ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో శనివారం మిలాద్ ఉన్‌నబి పండుగ సందర్భంగా నగరంలోని మర్కజీ మిలాద్ కమిటీ, సున్నీమర్కజీ మిలాద్ కమిటీ, మదరసా అన్వార్ ఉల్ ఉలూమ్ కమిటీల పెద్దలతో పోలీసు కమిషనర్ సమావేశం నిర్వహించారు. సిపి మాట్లా డుతూ గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండు గలను శాంతియుతంగా జరుపుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. అన్నిభద్రతా ఏర్పాట్లు కల్పిస్తా మని హామీ ఇచ్చా రు. మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా పది రోజుల పాటు నిర్వహించే జల్సాలు, చివరి రోజు జరిగే జులూస్ శాంతియు తంగా జరగాలని సూచించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా సాధారణ షరతులతో కూడిన అనుమతి ఇస్తున్నామని పేర్కొన్నారు. శాంతియుత వాతావరణంలో పండుగను జరుపు కోవాలని కమిటీ సభ్యులను కోరారు. కార్యక్ర మంలో అడిషనల్ డిసిపి వెంకటరమణ, ఏసిపి వెంకటస్వామి,యాదగిరిస్వామి,ఇన్స్‌పెక్టర్లు రాం చందర్‌రావు, సృజన్ రెడ్డి, జాన్‌రెడ్డి, ఎస్సై భాస్కర్ రెడ్డి, మిలాద్ ఉన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వృద్ధురాలి హత్య కేసులో నిందితులు అరెస్టు

ప్రజాపక్షం/గంగాధరః గంగాధర పోలీస్‌స్టేషన్ పరి ధిలో పేగుడ మల్లవ్వ మిస్సింగ్ కేసు దర్యాప్తు మలుపు తిరిగి హత్య కేసుగా బయటపడింది. తాజాగా పరారీలో ఉన్న నిందితులను పోలీసులు పట్టుకోవడంతో కేసు పూర్తిస్థాయిలో ఛేదించబడింది. ఇప్పటికే ఇద్దరు నింది తులు పట్టుబడ్డారు. పరారీలో ఉన్న హత్య కేసులో ప్రధాన నిందితుడు నాగిరెడ్డిపూర్ గ్రామానికి చెందిన గంగరాజు(30), సహ నిందితులు కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మత్తి నవీన్(26), కను మల్ల ప్రభుదయాల్ (20)ల కోసం పోలీసులు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గాలింపు కొనసాగించారు. శని వారం ఉదయం నిందితులను పట్టుకున్నారు. పట్టుబడ్డ ముగ్గురు నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ప్రధాన నిందితుడి వద్ద మృతురాలు మల్లవ్వకు చెందిన 3 తులాల బంగారం, హత్యకు ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసుతో సంబంధం ఉన్న మొత్తం ఐదుగురు నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఆపరేషన్‌లో కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్, గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ, ఇతర పోలీసు సిబ్బంది చురుకైన పాత్ర పోషించారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ప్రజాపక్షం / ముస్తాబాద్ ః ముస్తాబాద్ మండలంలోని వినాయక చవితి ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలని రూరల్ సిఐ మొగిలి తెలిపారు. భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలన్నారు. శనివారం యాదవ ఫంక్షన్ హాల్‌లో వినాయక మండప నిర్వాహకు లతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా సిఐ మొగిలి మాట్లా డుతూ ఇతరులు ఎవరూ ఇబ్బంది పడకుండా ముందుగా జాగ్రత్త పడాలని అందుకు పోలీసులకు ప్రజలకు మండప నిర్వాహకులు సహకరించాలని అన్నారు. పోలీసు సూచనలుప్రతి ఒక్కరు ముఖ్యంగా మండపాల నిర్వాహకులు పాటిస్తూ శాంతి భద్రతలను కాపాడే విషయంలో సహకరించాలని అన్నారు. మండపాల నిర్వా హకులు మండపాలను వేసే ముందు దాని ఎత్తు పొడవు వెడల్పు విగ్రహాల పూర్తి సైజు ముందుగానే పోలీసు వారికి తప్పకుండా తెలి యజేయాలని అన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రాంతాల్లో మండపాలు వేయకూడదని, హారతి లైటింగ్ ల్యాంప్స్ విద్యుత్ ఉప కరణాలు కారణంగా అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా జాగ్రత్త పడా లని అన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద మండపాలు ఏర్పాటు శ్రేయస్కరం కాదు. మండపాల వద్ద డీజెలకు అనుమతి లేదన్నారు. మైకులు స్పీకర్లు మాత్రమే పెట్టుకోవాలన్నారు. కమిటీ సభ్యులు మండపాల వద్ద ప్రతి రోజు ఇద్దరైనా అందుబాటులో ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గణేష్, కానిస్టేబుల్ రాజశేఖర్ తది తరులు ఉన్నారు.



## ఆల్ఫోర్స్ ఇ-టెక్నోలో ఆకట్టుకున్న న్యూట్రిషన్ ఎక్స్‌పో



ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ లోని కొత్తపల్లిలో గల ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో న్యూట్రిషన్ ఎక్స్‌పో వినూత్నంగా ఆలోచింపజేసే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. పౌష్టికాహారం లేకపోవడం మూలంగా ఎంతో మంది రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పౌష్టికరమైన ఆహారాన్ని తప్పనిసరిగా చిన్నతనం నుంచే అలవాటు చేయాలని, తద్వారా వారి ఎదుగుదలకు ఎటువంటి ఆటంకాలు ఉండవని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో సమయభావం వల్ల చాలామంది కలుషిత ఆహారానికి అలవాటు పడ్డారని విచారం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవా లని, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సూచిం చారు. కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పౌష్టికర మైన ఆహారాన్ని చేసేటువంటి వస్తువులతో చక్కగా అలంకరించారు. విద్యార్థులు వివిధ రకాల పౌష్టికర ఆహారాల గురించి స్పష్టంగా సమగ్రంగా సమాచారాన్ని ఇచ్చారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తయారు చేసిన కార్బోహై డ్రేట్ సైకిల్, పవర్ఫుల్ ప్రోటీన్స్, విక్టోరియాస్ విట మిన్స్, ఆహారపు గొలుసు ఫుడ్ పిరమిడ్, ఆర్గానిక్ ఫామ్, ఒబెసిటీ సెంటర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువులకు దీటుగా నానో యూరియా

## జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్




**ప్రజాపక్షం/మామడ :** నానో యూరియాతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ అన్నారు. మామడ మండలంలోని కొరటికల్ గ్రామంలో రైతు సురకంటి విష్ణువర్ధన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నానో యూరియా నానో డీఏపి మందు ద్వారా పండించిన పంటను పరిశీలించారు. రైతు విష్ణువర్ధన్ మాట్లాడుతూ నేను రెండు సంవత్సరాలుగా నానో యూరియా, డీఏపీ వాడుతున్నాను. 5 ఎకరాల్లో పత్తి, సోయా 5ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాను.ప్రస్తుత మార్కెట్లో ఎరువుల బస్తాల కొరత ఏర్పడింది.దానికి ప్రత్యామ్నాంగా నానో ఎరువు వాడుతున్నాను. నానో ఎరువు వల్ల మొక్కల పెరుగుదల సమృద్ధిగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ మాట్లాడుతూ నానో యూరియా వాడకం వల్ల దిగుబడిలో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని అత్యంత ప్రయోజన కారిణిగా ఉన్న నానో యూరియాని రైతులు వాడాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఇఫ్కో మేనేజర్ బాల వికాస్ రెడ్డి,రాజారెడ్డి,గోపిడి భీంరెడ్డి, రాజు, రాజారెడ్డి, భీమారెడ్డి, తదితరులు రైతులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో పర్యటించిన ఎంపీడీవో

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం బీర్నంది, ఎర్వచింతల్, కొలాంగూడ పంచాయతీల్లో శనివారం మండల ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న పీఎంఏవైజీ సర్వేను ఆయన పరిశీలించారు. యాప్‌లో లబ్దిదారుల ఆధార్, ఖాతా సంబధిత వివరాలు పొందుపరిచి, త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి, నాణ్యత ప్రమాణాలు పాటించి ఇళ్లను కట్టుకోవాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోడ్లపై నిల్వ నీరు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల్లోని శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రజలు నివసించకుండా చూడాలన్నారు.పంచాయతీ ఆపరేటర్ సాగర్,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, కారోబార్‌లు ఉన్నారు.



## శ్రావణమాస ముగింపు

**ప్రజాపక్షం/తానూర్:** మండలంలోని కోలూర్ గ్రామంలో శనివారం శ్రావణమాసం, హరి పార్థ, గురువాద, ముగింపును ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో భక్తులు, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో భజన బృందాలు, ఆధ్యాత్మిక గేయాలను ఆలపించారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల గుండా భజన మండల్లు, భజంత్రీలు, భక్తి గేయాలు అలపించారు. భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు.అనతరం హనుమాన్ ఆలయంలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బి.రాజు, ఉప అధ్యక్షుడు బాబు, డి.నాగేష్, యువకులు నాగేష్ పటేల్, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ మృతి తీరని లోటు: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ముధోల్ :** మండలంలోని తరోడ గ్రామానికి చెందిన లక్ష్మి ఈశ్వర్ ప్రసాద్(25) వైమానిక దళ జవాన్ మృతి తీరని లోటని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు. శనివారం అతని అంత్యక్రియలు అధికార లాంఛనాలతో నిర్వహించారు. ఈశ్వర్ ప్రసాద్ దేశ రాజధాని ఢిల్లీలో వైమానిక దళంలో విధులు నిర్వహించే జవాన్. సెలవులు ఉండడంతో గత మూడురోజుల క్రితం స్నేహితులతో వెళ్ళి పరిసర ప్రాంతమైన ఆగ్రాలోని ధమ్మ జలపాతంలో ప్రమాదవశాత్తు మృతి చెందారు. వైమానిక దళ ఆధికారి ప్రవీణ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో లాంఛనాలతో అంత్యక్రియలకు ఆయా గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే జవాన్ మృతదేహానికి నివాళులర్పించారు. వయస్సుకొచ్చిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు,కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.కుటుంబ సభ్యుల ఘటన తీరు ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టాయి. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముధోల్ సీఐ మల్లేష్, ఎస్సై బిట్ల పెర్సిస్,వైమానిక దళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/సారంగాపూర్:** నిర్మల్ జిల్లా సారంగాపూర్,మండల కేంద్రానికి చెందిన మాజీ అడెల్లి ఆలయ చైర్మన్ ఎనిగంటి నర్సగౌడ్ చిన్న కుమారుడు సుధాకర్ గౌడ్ ఇటీవల ఓ గొడవలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భూషణ్ రెడ్డి, గంద్రత్ రమేష్‌లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటాన్నని హామీ ఇచ్చారు.ఆయన వెంటా లక్ష్మీ నారాయణ్ గౌడ్,రమేష్ గౌడ్, చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నేరడిగొండ :** బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అడే గజేందర్,జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని కార్యకర్తల కోలహాలం మధ్య స్థానిక లక్ష్మి ఫంక్షన్ హాల్ లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిసిబి చైర్మన్ వడ్డీ బోజారెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆడేశీల, మాజీ జెడ్పిటిసి గోక గణేస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరతపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర ఆగ్రహం




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులు ఎరువుల కోసం గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన దుస్థితికి ఈ ప్రభుత్వాల వైఫల్యమే కారణమని ఆయన విమర్శించారు. రైతులను పట్టించుకొని ప్రభుత్వాలు దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రాలలో తెలంగాణ ఒకటి అయినప్పటికీ,కేంద్ర ప్రభుత్వం ఎరువుల కేటాయింపులో నిర్లక్ష్యం వహిస్తోందని సయ్యద్ హైదర్ మండిపడ్డారు.రాజకీయాల కోసం రైతులను ఇబ్బందులకు గురిచేయడం తగదని ఆయన అన్నారు. రబీ సీజన్‌కు అత్యవసరమైన యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ ఇప్పటివరకు కేవలం 5.32లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని ఆయన తెలిపారు. వెంటనే ప్రభుత్వం మేల్కొని రైతులకు సకాలంలో యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, రైతుల పక్షాన ఆమ్ ఆద్మీ పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సాధిక్, వినోద్, హైమద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ బ్యాగులు పంపిణీ

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని వటోలి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు వీడిసి సభ్యుల చేతుల మీదుగా పంపిణీ చేసిన కుంట రాజేందర్ ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల అభిమానంతో స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని విద్యార్థులు క్రమశిక్షణతో శ్రద్ధతో చదివి ఎదగాలని మరిన్ని సూచనలు తెలియజేశారు.

# రక్తదాన శిబిరంలో ముస్లిం ఏక్తా సంఘం భాగస్వామ్యం



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** మాధవ సేవే మానవ సేవ' అనే ఆదర్శంతో ముందుకెళ్తున్న బ్రహ్మకుమారీస్ సంస్థ, నిర్మల్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరాన్ని దివంగత్ రాజ్ యోగిని దాదీ ప్రకాశ్‌మణి జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఏక్తా సోషల్ వెల్ఫేర్ సోసైటీ సభ్యులు షేక్ ముజాహిద్, ముజీబ్, రిజ్వాన్ తదితరులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన బ్రహ్మకుమారీస్ నిర్మల్ ఇన్‌చార్జ్ బి.కె.లతిత, ఒకే పరమాత్ముడు ఉన్నాడని, ఆ పరమాత్ముడికి ఆకారం లేదని తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, ఆత్మతో, మనసుతో భగవంతుడిని ఆరాధిస్తే జీవితం ధన్యమవుతుందని ఆమె అన్నారు. ఈ పరమాత్ముడు అల్లా ఒక్కడేనని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఏక్తా సంఘం అధ్యక్షుడు షేక్ ముజాహిద్,సభ్యులు కలిసి బ్రహ్మకుమారీస్ నిర్మల్ ఇన్‌చార్జ్ బి.కె.లలిత, కామారెడ్డి ఇన్ చార్జ్ బి.కె.అనిల్‌లకు శాలువాతో సత్కరించారు. తలసీమియా సొసైటీ నిర్మల్ ఇన్‌చార్జ్ మన్సూర్, ముస్లిం ఏక్తా సొసైటి ఉపాధ్యక్షుడు సాజిద్, ఇమ్రాన్, అఫ్రోచ్ పాషా ఖాన్, బాదర్ అలాగే బ్రహ్మకుమారీస్ సభ్యులు పాల్గొన్నారు.

## కాల్వ నరసింహుని ఆలయానికి పోటెత్తిన భక్తులు



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** శ్రావణమాసం చివరి శనివారం,అమావాస్య కావడంలో ఆలయాలన్నీ భక్త జన సందోహంతో నిండిపోయాయి. ఉదయం నుంచి ఆలయాలన్నీ కిక్కిరిసిపోయాయి.జిల్లాలోని సుప్రసిద్ధ వైష్ణవ దేవాలయమైన శ్రీ కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గోవింద నామబాలతో మార్మోగిపోయింది.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చైర్మన్ అంగూర్ మహేందర్ ధర్మకర్తల మండలి తగ్గు ఏర్పాట్లు చేసింది. దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టింది. స్వామివారి సేవలో ధర్మకర్తలు సూర నవీన్, కాశీనాథ్, దేవేందర్, నరసయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ దాసరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌తో యువకుడి మృతి..



**ప్రజాపక్షం/లక్ష్మణచందా:** లక్ష్మణచందా మండలంలోని నర్సాపూర్ (డబ్ల్యు) గ్రామానికి చెందిన పులి అవినాష్(18) అనే యువకుడు బోన్ క్యాన్సర్ తో శుక్రవారం రాత్రి మృతి చెందాడు.ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న యువకుడు గత కొంతకాలంగా బోన్ క్యాన్సర్ తో భాధ పడుతూ హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు చేయించినా ఫలితం లేకుండా పోయింది.మృతుడి తండ్రి గతంలోనే పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు.గ్రామంలో అందరితో కలవిడిగా ఉండే అవినాష్ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మట్టి వినాయకుల విగ్రహాలు తయారుచేసిన విద్యార్థులు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలోని విద్యార్థులు శనివారం మట్టి వినాయక విగ్రహాలను తయారుచేశారు. పాఠశాల హెచ్‌ఎమ్ బోనగిరి నరేందర్ రావు మాట్లాడుతూ.. వినాయక విగ్రహాలకు ఉపయోగించే ఆకర్షణీయ రంగులు పర్యావరణానికి చేటు చేస్తాయని, పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలని కోరారు.విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమలను విద్యార్థులు ఇళ్లకు తీసుకెళ్లగా మిగిలిన వాటిని ఉచితంగా పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య, ప్రకాశ్, కుర్ర శేఖర్ తదితరులున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

**ప్రజాపక్షం/మామడ :** మామడ మండలంలోని మామడ,పరిమండల్, తాంద్ర, కొరిటికల్, మెడిపల్లి గ్రామాలకు ఈ రోజు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ బాలయ్య తెలిపారు. వ్యవసాయ మోటర్ల లైన్ మరమ్మతు, చెట్ల కొమ్మలను తొలగించుట కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకారించాలని కోరారు.


రాష్ట్ర ఇంటర్ బోర్డు జిల్లా ప్రత్యేకాధికారి

# అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలోనే పనులు

ప్రజాపక్షం/నిజామాబాద్ : ఇంటర్మీడియట్ విద్య బలోపేతం కోసం ప్రభుత్వం జూనియర్ కళాశాలలకు కేటాయించిన నిధులను ఖర్చు చేయటం అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలోనే జరగాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు జిల్లా ప్రత్యేకాధికారి దాసరి ఒడ్డెన్న అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాళ్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి దాసరి ఒడ్డెన్న మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ మరమ్మతు పనులు, అభివృద్ధి పనులు చేపట్టడానికి గాను ఇంటర్ బోర్డు కేటాయించిన నిధులను అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్, ప్రిన్సిపాల్‌తో జాయింట్ అకౌంట్ తెరవాలన్నారు. మరమ్మతులు, అభివృద్ధి పనులు అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం ద్వారా ఆన్‌లైన్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచటానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలకు రాని విద్యార్థులను రప్పించేందుకు అధ్యాపకులు చొరవ చూపాలని, తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ అందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2025–26 విద్యా సంవత్సరంలో కళాశాలలో చేరిన విద్యార్థుల డేటాను కంప్యూటర్లలో నిక్షిప్తంగా చేయటంతో పాటు విద్యార్థుల 'యు' డైస్ పూర్తి చేయాలని అలాగేఅపార్, పెన్ నెంబర్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కళాశాలలో ఫిజిక్స్ వాలా ఆన్ లైన్ తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రత్యేకాధికారి ఆదేశించారు. అన్ని కళాశాలలో విద్యార్థుల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెంచేందుకు వారంలో ఒకరోజు ఖచ్చితంగా క్రీడలను నిర్వహించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యా అకాడమిక్ సెల్ ప్రతినిధి నర్సయ్య, జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.



## సంగమేశ్వరాలయానికి పాదయాత్ర ప్రారంభం

ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి అంజనాద్రి క్షేత్రం నుండి సంగారెడ్డి జిల్లాలోని కొప్పోల్ సంగమేశ్వరాలయానికి శ్రావణమాసం ఆఖరి శనివారం సందర్భంగా భక్తులు, ప్రజలు మహాపాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ శాశ్వత ధర్మకర్త కిషోర్‌కుమార్ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర మాసాన్‌పల్లి మీదుగా బాచేపల్లి, నిజాంపేట్, శంకరంపేట్ మీదుగా కొప్పోల్ సంగమేశ్వర ఆలయానికి చేరుకుంటుందని భక్తులు పేర్కొన్నారు. గ్రామ గ్రామాన భక్తులు, ప్రజలు ఈ పాదయాత్రకు ఘన స్వాగతం పలుకుతారని, ప్రతీ యేడు ఈ పాదయాత్ర అంజనాద్రి క్షేత్రం నుండి చేపడుతున్నామని పేర్కొన్నారు.

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలానికి చెందిన సేని గోపాల్(42) పనిలేక మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్‌ఐ రాము తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సేని గోపాల్ గల వ్యక్తి తన టీవీఎస్ ఎక్సెల్‌పై ఇంటింటికి తిరుగుకుంటూ పూసలు అమ్ముతాడు. ఈ వ్యాపారంలో నష్టం రావడంతో కొద్ది రోజుల నుంచి ఏ పని లేక ఇంటి వద్దనే ఉంటున్నారు. శనివారం ఉదయం సేని గోపాల్ ఇంటి నుంచి బయటకు వెళ్లి మనస్తాపంతో రైల్వే స్టేషన్‌కు కొద్ది దూరంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్‌ఐ తెలిపారు. మృతుడి భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రాము తెలిపారు.

## బైండోవర్ ద్వారా శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు



ప్రజాపక్షం/బోధన్: జిల్లాలో రాబోయే గణేష్ విగ్రహాల నిమజ్జనం, మిలాద్ ఉల్ నబీ, దుర్గామాత ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ చర్యలు చేపట్టింది. ఈ మేరకు అదనపు జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపిఎస్ ఆదేశాల ప్రకారం గతంలో వివిధ కేసుల్లో నమోదైన 13మందిని బైండోవర్ చేయించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శనివారం బైండోవర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ చర్యల ద్వారా శాంతి భద్రతలను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. బైండోవర్ చేసిన వారిలో డిజె ఆపరేటర్లు, డిజే యజమానులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఉన్నారు. వీరందరూ వచ్చే ఆరు నెలల పాటు మంచి ప్రవర్తన కొనసాగించాలనే షరతుపై బైండోవర్ చేయించారు. డిజె యజమానులకు రూ. 2లక్షలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులకు రూ.లక్ష, డిజెఆపరేటర్లకు రూ.50 వేలు సొంత పూచికత్తును నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ముందు సమర్పించారు. ఈ పూచికత్తు కాలంలో ఎవరైనా తిరిగి నేరాలకు పాల్పడితే, వారి పూచికత్తు మొత్తం జప్తు చేయబడుతుందని, లేదా జైలు శిక్ష విధించబడుతుందన్నారు. బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి రెండు కేసులు, బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి 5కేసులు, ఎడపల్లి పోలీస్ స్టేషన్ నుంచి మూడు కేసులు, రుద్రూర్ పోలీస్ స్టేషన్ నుంచి మూడు కేసులు, మొత్తం 13కేసులలో నిందితులను బైండోవర్ చేయడం జరిగింది.

## మర్పల్లిలో ఆరోగ్య శిబిరం



ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ జీపీ పరిధిలో గల మర్పల్లి గ్రామంలో వైద్య శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. పిట్లం ఏఎంసీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్‌లు సంయుక్తంగా ప్రారంభించారు. గత నాలుగు రోజులుగా నిజాంసాగర్ నీరు విడుదల చేయడంతో మర్పల్లి గ్రామం ముంపుకు గురైంది. దీంతో ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు చొరవతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. వైద్యసేవలు అందించిన వారిలో వైద్యాధికారి రోహిత్‌కుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మోర్తాడ్ ప్రెస్ క్లబ్ ఏకగ్రీవం



ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామా బాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో శనివారం ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా బి.సాయన్న (ప్రజాపక్షం), ఉపాధ్యక్షుడిగా కె.రవి, సెక్రెటరిగా జె.సురేష్, క్యాషియర్ విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాధిక్, అడ్వైజర్‌గా ఎం.చంద్రశేఖర్ (సాక్షి), వై.భూమాగౌడ్( ఆంధ్రజ్యోతి), జె.సురేష్ గట్ల టీవీ వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన బి.సాయన్న మాట్లాడుతూ.. జిల్లా జర్నలిస్టుల, ప్రెస్‌క్లబ్ మండల మాజీ అధ్యక్షులు, సభ్యుల సహకారంతో ప్రెస్ క్లబ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన భూమాగౌడ్‌తో పాటు మిగతా సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

పిసిసి అధ్యక్షుడిని కోరిన మండల కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/ భీమ్‌గల్ : మండల కేంద్రంలో చెపట్టిన వంద పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి మండల ప్రజలకు అందుబాటులోకి తెవాలని కోరుతు మండల కాంగ్రెస్ పార్టీ నేతలు శనివారం నాడు పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జీ ముత్యాల సునీల్‌కుమార్ రెడ్డి అధ్వర్యంలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరుతు శనివారం నాడు కలిసారు.ఈ సందర్భంగా ఆయనకు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలోని తాశీల్దార్ కార్యలయం, రిజిస్ట్రేషన్ కార్యలయం, ఎంఈవో, డిగ్రీ కళాశాల, గెస్ట్ హౌజ్, ఇటీవల మంజూరైన కోర్టు భవనాలకు నిధులు మంజూరు చేయించాలని కోరారు. స్పందించిన పిసిసి అధ్యక్షుడు సంభందిత మంత్రులు దామోదర రాజనర సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు ఫోన్‌లో మాట్లాడారు. పిసిసి అధ్యక్షుడు వినతి మేరకు సానుకులంగా స్పందించిన మంత్రులు పనులను వేంటనే పూర్తి చేస్తామని నూతన భవనాలను మంజూరు చేస్తామని తెలిపారు. పిసిసి అధ్యక్షున్ని కలిసిన వారిలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బోదిరె స్వామి, మాజీ ఎంపిపి కన్నె సురేందర్, పట్టణ అధ్యక్షుడు జెజె నర్సయ్య, మున్సిపల మాజీ చైర్మన్ మల్లెల లక్ష్మ ణ్,ముచ్కూర్ సోసైటి చైర్మన్ బంగ్లా దెవేందర్,ఎఎంసి డైరెక్టర్ జీవన్, డిసిసిడి డెలికేట్ కుంట రమేష్,జిల్లా కార్యదర్శి బోజాగౌడ్, సర్వ సమాజ్ కమిటి అధ్యక్షుడు నీలం రవి,నాయకులు పిట్ల శ్రీను,రాగుల మోహన్ తదితరులు పాల్గోన్నారు.

## నిజాంసాగర్‌లో యువకుడి గల్లంతు

ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ ప్రాజెక్టులో ఓ యువకుడు గల్లంతయ్యాడు. స్థానిక ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం పిట్లం మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన గైని పండరి(28) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై నిజాంసాగర్ ప్రాజెక్టు వద్దకు వచ్చి గార్డెన్‌లో పర్యాటకులు అందరూ చూస్తుండగానే నీటిలో దూకాడు. అతను ఎంతకీ పైకి తేలకపోవడంతో స్థానిక పర్యాటకులు పోలీసులకు సమాచారం అందించారు. ప్రాజెక్టు వద్దకు చేరుకున్న ఎస్సై శివకుమార్ వివరాలు తెలుసుకుని విచారణ చేపట్టారు.

## సోషల్ వర్క్‌లో సిహెచ్ ప్రగతికి పిహెచ్‌డి ప్రదానం

ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి: టియు సోషల్ వర్క్ డిపార్ట్మెంట్‌లో రీసెర్చ్ స్కాలర్ ప్రగతికి పీహెచ్‌డీ అవార్డు ప్రదానం చేశారు. రీసెర్చ్ సూపర్‌వైజర్ డాక్టర్ రాజేశ్వరి పర్యవేక్షణలో 'ఏ స్టడీ ఆన్ ఆటిట్యూడ్ ఎమాంగ్ స్టూడెంట్స్ టువార్డ్స్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ కెరీర్ ప్లానింగ్ ఇన్ కేజీబీవీ'స్ జిల్లా అనే అంశంపై రీసెర్చ్ స్కాలర్ సిహెచ్ ప్రగతి పరిశోధన చేశారు. పిహెచ్‌డీ ఫైనల్ వైవా విజయవంతం కావటంతో పర్యవేక్షకులుగా వచ్చిన ఓయు సీనియర్ ప్రొఫెసర్ ఫ్రాన్సిస్ చంద్రశేఖర్, టియు సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్ డాక్టరేట్ ప్రకటించారు. కేజీబీవీలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తూ ఆ విద్యాసంస్థలపై క్షేత్రస్థాయిలో విజయవంతంగా పరిశోధన చేసిన సిహెచ్ ప్రగతిని ఈ సందర్భంగా అభినందించారు. కాగాప్రస్తుతం సిహెచ్ ప్రగతి నిజామాబాద్‌లో సోషల్ వెల్ఫేర్ గురుకుల కాలేజీలో జువాలజీ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన న్యాయవాది



ప్రజాపక్షం / ఆర్మూర్ : డివిజన్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియాను న్యాయవాది సిందుకర్ చరణ్ ఆధ్వర్యంలో శనివారం పెర్కిట్ మాజీ ఎంపిటిసి మానేటి లింబాద్రి, బొబ్బిలి అంకిత్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే సబ్ కలెక్టర్ నూతన ఉద్యోగ బాధ్యతలు చేపట్టడంతో నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ నియోజకవర్గంలో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు సబ్ కలెక్టర్‌ను కోరారు.

## ఆశ్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండల కేంద్రంలో ఈ నెల 24న ఆదివారం శంకరకంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని కేదారేశ్వర ఆశ్రమంలో ఉందని ట్రస్ట్ తెలిపింది. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ప్రతి నాలుగవ ఆదివారం జరుగుతుందని ఆసక్తి ఉన్నవారు ఆధార్ కార్డు జిరాక్సు తీసుకురావాలని వారు తెలిపారు. మోతిబిందు ఉన్నవారిని ఉచితంగా తీసుకొనిపోయి ఆపరేషన్ చేయించి భోజన వసతి కల్పించి వారి ఇంటికి చేరుస్తారని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ట్రస్ట్ తెలిపింది. ఈపాటికి 1200 మంది ఆపరేషన్ చేయించుకున్నారని మహారాజ్ రాములు తెలిపారు.

## మా పాఠశాలను పట్టించుకోండి..

జోర్పూర్ వాసుల ఆవేదన



ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండలంలోని జోర్పూర్ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను పట్టించుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఇక్కడ ఐదవ తరగతి ఉన్న ఇందులో కేవలం 25 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాల శిథిలావస్థలో ఉంది. స్లాబ్ పెచ్చులు రాలిపోతున్నాయని గోడలు పగుళ్ళు చూపుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. అన్ని కాలాలు ఇందులోనే విద్యార్థులు చదువుతున్నారు. అందుకే భయపడుతున్నారు. ఈ విషయం గురించి ఇన్‌చార్జి ఎంఇవో గంగాధర్‌ను అడిగితే పై అధికారులకు తెలిపినట్లు చెప్పారు.

## రైతులకు అండగా అఖిల భారత ఐక్య రైతు సంఘం

ప్రజాపక్షం/ఎడపల్లి: రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం, తమ రాష్ట్ర ప్రథమ మహాసభలను మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 25, 26వ తేదీల్లో ఘనంగా నిర్వహించనుంది. ఈ మహాసభలను విజయవంతం చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు పిలుపునిస్తూ ఎడపల్లి మండల కేంద్రంతో పాటు రెంజల్ మండలం బోర్గం గ్రామంలో రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు.